శ్రీరస్తు.

దురోదరోపాఖ్యానము

హాస్యరసప్రధానము

నీతిదాయకము

ఇయ్యడి చిత్రరాఘవాది కావ్య

రచనాబంధురుండగు

కొవ్విడి రామకవిచే

రచింపఁబడి

ఏలూరు.

మంజువాణీ ముద్రాక్షరశాలయందు

ముద్రించి గ్రంథకర్తచే

ప్రచురింపఁబడియె.

1914


వెల 3 అణాలు.


శ్రీరస్తు.

దురోదరోపాఖ్యానము.

విషయసూచిక.















అమరుఁబెద్దలవాటి దేవాలయము.

శ్రీరస్తు.

శుభమస్తు - అవిఘ్నమస్తు.

మనోదరోపాఖ్యానము



శ్రీమద్వేంకటనాయకాహ్వయమునఁ జెలువొందియున్న వేలుమం
గామానసవతీమణీసహితుండై కళ్యాణసంధాయకుం
డై మర్త్యాళికి నభీష్టకామసులిడు శ్రేయంబిచ్చు సంపద్గుణ
స్తోమున్నాశ్రితు ద్వారకాతిరుమలేశుఁ గొల్తు నశ్రాంత
ముగ్.

చ. అతికఠినంబు నీహృదయ మాగతి యద్రినిఁ బుట్టుటం గుచ
ద్వితయమునం గనంబడెఁ గదే యన నవ్వుచు నార్య మేలు నే
ల్పతతి సుగుప్తకంఠుఁ డనవిస్ఫుటమై గదా యను మేలు మాటలం
జతురత దేలుదంపతుల శంకరపార్వతులం భజించెదన్.

చ. చతురత నాటలాడుతను జయ్యన కేతులు, సాచి జీకయు
స్థితుల ము యొక్కుమొత్తు సమదంబునఁ బెత్తలించునా జగ
త్పితరుల పార్వతీశ్వరుల పెంపగు నాలుగు చేతులెత్తు సం
తతకరుణాసనాథు గణనాథు మరుద్గణనాథు గొల్చెదన్.

ఉ. చేరికఁ జేరి మ్రొక్కెద సుకేశయ పాణికి నీలవేణికిన్
సారసగర్భురాణికిని జక్కనివాణికి గీరవాణికిన్
ధారుణి పారహార శరదభ్రపటీర సురాళమల్లికా
పారదశారదాబ్జరుచి పాండురదేహకు హంసవాహకున్.



వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన దురోదరో
పాఖ్యానంబను హాస్యరసప్రధాన ప్రబంధంబునకు కథా ప్రారం
భం బెట్టిదనిన.

సీ. తలనొప్పిగలిగింప గలగబ్బిలాయి పెం
టలమిక్కుటపు వాసనలునలుంప
కడగాననిదరిద్రుకడుపుపోలిక వెలు
కలుదొలిచినభిత్తి కలురహింప
ముద్రితంబైన లోభిద్రవ్యమట్టుల
పెంటపోగులునిండి పెరుగుచుండ
దిద్దినతేరు రీతి విమానమునుచుట్టి
తృణలతాద్రుమములు దివిక్రాక

గీ. చీమచీమంత గాలియు జేరనీని
చిన్ని చిన్ని చెట్లు ప్రదక్షిణముదిరుగు
చున్న చెన్నున నున్నతి నొప్పుచుండ
సమరుఁ బెద్దలనాటి దేవాలయంబు.

వ. అందర్పకుండు పాండవ త్రిశలిగించి ముఖమాంటపంబుముందర.



మ. ఒకకాళ్లందెయు వ్రేలెడంత యొక కాలొక్కింత బెల్లాసగా
వికలాంగంబుల నొప్పునందికడ నుద్వేలప్రభన్ బచ్చరా

లుకడుం జెక్కిన పీఠమో యనగ జెల్వొప్పారు దూర్వాంబులో
క్కకడన్గూడఁ దదున్నతాసనమునన్ గర్వాతిరేకంబునన్.

గీ. వ్రేళ్ళసందున బొగచుట్ట వ్రేలెడంత
యొప్పు గుప్పుగుప్పున బొగ గప్పు కొనగ
విడచుచును కాలిమీఁదఁ గాలిడి సుఖాన
గూరు చుండిన పూజారి కొమరు జేరి.

వ. నంబి నరసింహాచార్యుం డిట్లనియె.

గీ. అన్న యోవీరభద్ర భట్టార కేంద్ర
నిన్ను జూడ నచ్చంబుగ నీదు తాత
నహహ కన్నారఁ గాంచిన యట్టులుండు
నిట్టు లేగూరుచుండు వాడిందు నెపుడు.

వ. పెక్కు కథలఁ జెక్కున ! పేలుచు బక్కున నవ్వింపుచుండు నతం
డు చచ్చి యేస్వర్గంబున నుండెనో తలంపునకు వచ్చినతోడనే నీడ
వలె గన్నులగట్టినట్టు కట్టెదుటబొడకట్టు నట్టివానినిట్టి చల్లని వేళ
లన్ దలంచుకొనవలయు నీవునట్టుల నొక్కచక్కని యితిహా
సం బనుగ్రహింపుమని వేడిన నంబికులావతంసంబునకు శివ బ్రా
హ్మణ వర్ణాగ్రగణ్యుం డిట్లనియె.

కథాప్రారంభము.

మ. సిరికిన్ దానకమై ధరారమణికిన్ సింగారపున్ గంఠికా
భరణంబై మహిషాశ్వ గోవృషభ శుంభ గ్రామ సింహాఖు భు
క్కరణంబై మహినెల్ల గాల్వకడ శశ్వత్సర్వ సస్యాళికా
వరణంబై బురమొప్పు భూజనము లప్పారావు పేటంచనన్.

గీ. ఆపురంబున నఖిల విద్యావిహారు
లైన యార్వేలవారు నధ్యయన పరులు

భూసురులు వర్తకన్యాయ భాసురులగు
బేరులను బేరుగల కాపు వారలిం(దు.

ఉ. కాపన గాపు కన్నులకు కాపన గాపు పురంబు గోటకున్
కాపన గాపు సేనలకు గాపన గాపు నృపాల కోటికిన్
కాపన గాపు పల్లెలకు గాపన గాపు సరోవ రాళికిన్
గాపన గాపు కొంతలకు గాపన గాపు సమస్త చేలకున్.

వ అకాపులు పరసహన పరోపకారాదుల నాసక్తులును ధర్మాను
రక్తులును దేవబ్రాహ్మణ పూజాభి యుక్తులునై భక్తులంబోలె
భక్తి విశ్వాసంబులం పెద్దల సేవింపుచు నర్థుల నర్థాభి వృద్ధులం
జేయుచు దీనానాథజనంబుల నాదరింపుచుయాచకులం(బోచుచు
నెల్లభంగుల నభంగులై మున్నూటి కులంబునవన్నెగన్నమిన్నలై

చ. కడుపు ఫలింప గావలయు గట్టిగ చేనుఫలింప గావలెన్
కడుకొని కాపు వానికదె గాసిరి గంప సిరేయటన్న నా
వడువున నెందరెందరినొ వారలు హాలిక వృత్తిచేత నె
ప్పుడు తగుజీవనంబులిడి (బోచుచు నుందురు ధర్మచిత్తులై.

గీ. కాపుసిరి గంపసిరి యున్న గాపుటూర
గాపురం బుండ లేమిడి గానరాదు
హాలికులుగాన వారినెయ్యంబు చాల
మేలగు కృషితో నాస్తి దుర్భిక్ష మనుట.

గీ. అట్టి మున్నూటి కులమునం దవతరించి
నొకడు మున్నిటం బడబాగ్ని యుదయ మైన
కరణి తులసీ వనంబున గడిదిదూల
గొండ యుద్భవ మైనట్లు కొండన యన.

క. కాపులలోపల నతడే
కాపురుషుండగుచుం గొండ్లకావరమునను

దీపితదుష్పధరాజ్య
ప్రాపితుఁడై దిరుగుఁగర్వభరభరితుండై.

శా. వాగ్జాతియు నాదు శాలితయు మా యాటోపము గర్వమా
భావంబౌ గుణము వ్యతికరణమా పాటామదంబౌచిరా
కావేదాంతము లౌకుతర్కములు నాయన్యాపదేశంబులా
కేవ్వాపోతర మాదు రాగితము నాటక్కుల్ గనన్ రావెటన్.

సీ. ఇందురమ్మనిబిల్చు నెవ్వరుబిల్చినా
రేల వచ్చితి వంచు నెక్కిరించు
పోయివచ్చెదనన్న బోరాదె నిన్నెవ్వ
రడ్డగించిరటంచు నపహసించు
కదరదే కాల్పెద్ద గుజ్జంబునకు బల్లు
బోముబోదువా యంచు దోసమెంచు
పట్టెడు చీపురు కట్టకే పనియుండ
నీకు లేదా యంచు నేరమెంచు

గీ. తన్నుదిట్టువారి దన్నదిర్చెడివారి
దన్ను నవ్వువారి దనగుణంబు
లెంచువారినింత యెరుఁగకఁడనమాట
నెగ్గవలెనటంచు నుగ్గడించు.

వ. మరియు నాగ్రద్దరి పెద్దలే తెంచిరని లేచు పిన్నపెద్దలంగని.

క. పెద్దలట యెపుడు వచ్చిరో
పెద్దలకున్ దద్దినములు పెట్టరో పరులీ
పెద్దరికము మాయొద్దనొ
పెద్దలనన్ దాటిచెట్టు బెద్దనవలదే.

వ. అని పరిహసించుచుండు వెండియు నా దుండగీడు గండుమీఱిదం
డితసంబున నుద్దండుండై మత్తవేదండంబుచందంబుననుండి.

క. అత్తత్రిఁజూచుఁగన్నుల
నెత్తలుదోలంగమిగుల నెగిరిపడుఁబిడికిన్.
బిత్తబగిసి కూర్చుండును
ఖ్రులుసఁ గేకలిడు నద్ధిగని దీవిరిపన్.

చ. చదివితొ నీవు నాకొరకు సారెకు వాగెదు పొట్టకూటికై
చదివితొ చాలకష్టపడి శాస్త్రము లాగమముల్ పురాణముల్
చదువమొ మేము మూఁడను సాగవు వచ్చిన దారినిచ్చునీ
చదువులు కట్టిపెట్టి సరసంబున బొమ్మను నర్ధివేడినన్.

ఉ. దొమ్మరతొత్తు లెన్నుకొని తోరపుటాటల నేలకుటులన్
ఘుమ్మను బాడ మెచ్చుచును గోకలు రూకలు నిచ్చివారితో
సొమ్మసిలంగఁ గిల్లుగొని సౌఖ్యము నొలుచు సానితోడిదే
సొమ్మని బల్మి చూరవిడచున్ గలవారి గృహంబులొక్కెడన్

చ. తలఁగు పతోష కారులగు ధర్మపరాయణు లున్న తావులన్
మెలఁగు బరాంగనల్ చెరువు నీళ్ళకుఁ బోయెడి వేళ రేవునన్
గలఁగు పతివ్రతామణులఁ గాంచిన యంతనె కంతుఁ బ్యారికిన్
జెలఁగు పరార్ధ వంచకులు చెంతకుఁజేరిన యంత నెంతయున్.

చ. కలియుగ రాజసాసురుఁడొ కాలుఁడొ యంచుదలంచి కోవిదుల్
దొలఁగుచునుండ్రు దుష్టునకుఁ దూరముగా నిలుచున్న యుట్టవో
ర్వలమున విశ్వసింగుచుఁ దురాగ్రహవృత్తిఁ జరించుచుండు న
య్యలఘుతముండు వేడి యెసరట్టుల నిచ్చలు పాపచిత్తుఁడై.

చ. ఇటు ససహో శూరుఁడయి యోరి గణింపక భీతి లేక నె
ప్పటికిని బుద్ధిరాపు బలు పాట్లకు లోఁబడి కృచ్ఛ్రప్పట్ల నె
చ్చటఁ గన దానయై పరుల సంగతులం విసఁజూచుచున్ వాటా
వాటికిఁ జరియింపుచుండును మదోద్ధతి విక్కుచు విర్రవీగుచున్

వ. అతని యైశ్వర్యంబు వినుము.

ఆ. మ్రింగ మెతుకు లేదు మీసంబులకునుసం
పెంగ నూనె యనిన భంగి నైదు
వ్రేళ్ళ లోని కేగు వీలు లేకున్నను
కళ్ళు గానదేమి త్రుళ్ళిగాని.

గీ. ఇంక గల వెన్నియైన నా హీను పాప
కృత్యములు చెప్పవశమె యింకేమి సేయ
నున్నవాఁడో వాఁడేమిగానున్నవాఁడో
దైవ మెరుగును జంకఁ డెంతయు నతండు.

వ. మరియు నస్గుణహీనుండా గ్రామంబునంగల శ్రోత్రియంబన జీవ
నాధార పాత్రంబులయిన మాన్యక్షేత్రంబు లేసూత్రంబుననైనం
గవలంది తదర్థంబు లపహరించి ధనంబార్జింప వలయునని దలం
చి మాయావ్యాపార పారీణత్వంబున నున్నధర్మంబున నప్పుడ
ప్పుడార్జించిన నల్పద్రవ్యంబున నన్నవస్త్రములకు లోపంబు లేమి
లేమి లేనివానిచందంబునం గాంచన సమృద్ధునట్లు నన్నిటసమర్థుండై
ధర్మసంచితార్థంబున భీషణంబైన కుటుంబపోషణంబు భూషణంబ
ని భావించియు బ్రాహ్మణధనంబపహరింపం దలంపొప్పక దమ
పూర్వుల మర్యాదలం గాపాడు కాపునందనుల వ్యవసాయంబు
లకపాయంబు సేయు దుర్వ్యవసాయుండై.

గీ. బలిమి నా చేలకును నేటపారునీటి
బోదెలకు నడ్డ కట్లను బొందు పరచు
చుండ నీ రదనున లేకయుంట నవియు
దనర నానాటికిని క్షీణ దశకువచ్చె.

వ. అంతనంత నయ్యయికాపులు న్యాయంబునకు బెత్తెదు త్రాటికిం
గటుబడి గటడిం గట్టబడి గట్టిగుట్టుబోగొట్టుకొనకఁ దుండగుం

డగు కొండనతో ఖండనంబు ఖండనంబు గాదని యొత్తిగిల న
త్తావులుసత్తువ సెడి యాసర క్షేత్రంబులై నిష్ఫలితంబు లయ్యె
నయ్యెడ.

క. వారివారినెల్ల వానివరుసలతో
బిలచిస్థితిగతులను బెలుచ దెలిసి
నడగివలయు ధనము నడుగు డిచ్చెదరుణ
మంచు దనదు వశము నందుజేర్చి.

ఉ. వారును బాపభీతులయి వాని వశంబున నుండ నాత్మలో
దూరుచుఁ గాలకర్మమున దోరపు సంస్కృతి సాగరంబు నఁ
దీళము జేరనేర కొక తెంపున దెంపరి నాదురాగతుఁ
జేరిరి రావణాసురుని జేరిన యాగభుగాళి కై వడిఁ.

వ. తదనంతరంబ క్రమక్రమంబునం దన మాయోపాయంబున మా
న్యంబులన్నియు తనవశమ్ము జేసికొని కొన్ని సంవత్సరంబు లా
మాన్యంబుల భాగమ్ము లవనీసురులకిచ్చుచు విప్రాశీర్వాదలబ్ధ
విభవుండై యింతవాడు లేడనిపించుకొనియె నాలోన.

గీ. సారిదిభూమిసురాశీర్వచో మహావి
భూతియెల్ల సిరుల కాదిమూల మగుట
పాలు పొంగినట్టుల గావువాని శిరిస
మృద్ధమగుచు దినదిన ప్రవృద్ధమయ్యె.

వ. అనిన పూజారికి నంబి యిట్లనియె.

గీ. ధర్మమే జయమందు రధర్మమే జ
యంబొసంగెను ధర్మకాలంబు చెడెనొ
వానిజన్మనక్షత్ర వైభవమొయుంచు
సంశయంబు జనించె నాస్వాంత మందు.

2

మ. అనిసర బక్కసనవ్వితాతయుదియా యాశ్చర్య మూహించి యు
ట్లనుచున్నా వొదటాలుసర బకితో యామోదమయ్యెర మనం
బునసీబుద్ధికి నిప్పుదెల్పితిగదా భూమీసురాశీర్వచో
జనితానూన విలాసవైభవము నెంచర శక్యమె వాక్కులర

వ. అదియునుం గాక.

ఆ. ఏల బొంగెసిరుల దేటి ధిర్మంబనఁ
బోకు, పొంగకున్న బోర్ల పడునె
మంచివాడ వెందు గుంచంబు నిండక
తిరగ బడదనంగ నెరుగ వొకో.

శా. ఈగీతిర మితిలేని వైభవము తోనేపారు నాకాపుతో
దూరాలోచన లేమితో నువుతో దుశ్చింతతో ప్రీతితో
నేరర నేరని చేష్టతో భయముతో చింతా భరశాంతితో
భూరిస్నేహము తోమెలంగెదరు కాపులున్నవ్వ రాత్రాళితోర.

శా. క్షేత్రాధ్యుల్వల వారుమువ్వరును ప్రీతిర నేర నాదుష్టచే
ష్టాతిత్తుండ సహాయశూరుడగుచుర సౌజన్య విస్ఫూర్తినా
వీతిప్రజ్ఞుల నీతిదూరుల సమద్వేష ప్రభావాఢ్యులర
చేతఃప్రీతిగ నుండనియ్య కొనియెర జేదోడు వాదోడుగర.

క. ఆదుష్ట చతుష్టయమే
భేదంబును లేక నొక్క మేనట్టులనా
మోదమున నొక్క తావిటఁ
భేదంబుగ నుందు రెందు వెలి సంగతులర.

వ. లోపలి స్వయంపాకంబులు వేరువేరై యొకరిపచ్చ యొకరికిగిట్ట
క నేపరియంత వారువారై వారిలోవారు వారివారిసిరుల నపహ
రింప సమయంబు వేచుచుందురు. మరియుం బొరుగింటి జగడం
బులకు బోడిచిన చుక్కలవలె నొక్కొక్కడ నిక్కు మొక్కని

ఠక్కనదటఠక్కన మిఠక్కటపుటుఠక్కన ఠొక్కటినై పెఠక్కనన్
బెఠక్కలు చిఠక్కలు పెఠక్కవ ఠక్కపగల వారలఠం గలిగించు
చుందురుని చెప్పిన నరసింహాచార్యుం డిట్లనియె.

గీ. వీరభద్ర భట్టారక వారలెల్ల
వారు వారిగుణంబు లవారితముగ
వినవలతుఁ జెప్పు మనిన నంటికి నతండు
బలికెఁ గాంగ ఘుమంఘుమార్భటుల నిటుల.

సీ. ఎలమితోడుతఁ దిన్న యింటివాసంబుల
నెంచు వారల కంటె మించు వారు
నాలోమ్మ పాల్డ్రోవి యాహొమ్మ గుద్దగా
నెంచువారలకంటె మించువారు
ధృతి నేరుదాటి యాతెప్ప తగలవేయు
నెంచు వారలకంటె మించువారు
రక్షించు వారల భక్షింపఁగానాత్మ
నెంచు వారలకంటె మించువారు

గీ. తాడి దన్నువారల తలఁదన్నువారు
నెవరికొంప తీతుమటంచు నెంచువారు
వారు నల్వురు నొకదారి వారునగుచు
పేర్మి నుందు రప్పారావు పేటయందు.

ఉ. ఆపుర మందునన్ గల ద్విజాదుల వాదుల పాదుకొల్పి నే
దోపఁగఁ దోపఁగా నొరులఁ దూరుచు మీరుచు నిండ్లదూరుచున్
లోపలి చుట్టముల్వలె నలోవుల లోపలఁ జేరి ధీయుతుల్
వేపరికింతు రంతయును శేతురు కాతురు వ్రేకిదోచఁగన్.

వ. అయ్యసహాయ శూరులగు కాపులు నలువురు.

ఆ. ఒకరికంటె నొకరు మక్కరఖల్లులన
నలరి యొకరి కొక్క రవసరముల
[illegible]లు డనలునకు సహాయుడై నట్లు స
హాయులగుదు రురు దురాగతముల.

వ. ఆదురోదరుండును, మనిషి సేగిలేదను మర్యాదం గాదనక వా
రినాదరించి వలయునప్పు డప్పులొసంగుచు వారి వ్యవసాయం
బులకుం దుర్వ్యవసాయంబులకును సహాయంబు సేయుచు వారి
చే పత్రంబులు వ్రాయించుకొనుచుండు.

క. చిక్కరి కుక్కల కొడుకులిం
కెక్కడి కేగెదరు మెదిలి రేనిం దివాణం
బెక్క పయి కెక్కింత్రొక్కద
నుక్కడంచెద వరసం బెట్టి యొక్కొక్కరినిం.

గీ. వాడం గఱంజేకొని కాపువాడు నిలువ
నోడక నెదిర్చి నిలనోపు వాడుం గలడె
అందుం బేరొందు నన్ను విన్నంత మాత్రం
గడంగడ వడంకవే యీ జగంబులెల్ల.

సీ. బ్రాహ్మణు మాన్యముల్ పనిబూని దున్నించి
హెచ్చుపంటలను దెప్పించినాడ
బోరుగూళ్ళ వారితో బోరాడియడ్డక
ళ్ళాఱకాలువకు గట్టించినాడ
బలిమిమైయొప్పు యుప్పారాపుపేటవం
చించియీగుప్పిలి నుంచినాడ
నన్నుమించినవారి నామాటలోబడ
గొట్టు జుట్టులుత్రొక్కి పెట్టినాడ
గీ. నింక [illegible]యూరు లోపల నేను పెట్టి
నదియ పచ్చము నేనాడు నదియె మాట

యెందు నేనాడి నవియాట నేనుశ్వాని
పాడినది పాట నాకడ్డ పాటుగలటె.

శా. ఈ మాన్యంబుల పన్ను బందెలవనీబృందారకేంద్రాళికిం
కేమీయాయకఁ గొట్లు గాదెలును కట్టింతుఁ శరంధ్రాళిగా
భూమీదేవులు వచ్చి నన్నడిగినఁ బోరాడ రాకుండగా
నేమాయల్ బచరించి పంపెదను నానేర్పుల్ విడంబింపగన్.

క. బోరాడ ననగ నేటికి
వారిడకు వచ్చి యడుగ వలెనను కొనినఁ
బోరాడ కుండ జేసెద
మూరాడ గలారె నాదు మాయాకడిమిన్.

క. కట్టింతు కొట్లు ధాన్యము
బట్టింతుఁ గొట్లునిండ బాపనుల పనుల్
బట్టింతు గూత వెట్టిన
గొట్టింతుఁ బాలికాపు గొల్లల చేతన్.

క. పాడిపింతు సద్దమైనను
బాడిపింతు బొలంబు లొక్క పాడవున నీటన్
నడిపింతు నెల్ల వారల
నడిపింతు బురంబువారి నలినొక తాప్రిటన్.

క. నాపురులు కొట్లు గాదెలు
గాపురమును బాడి పంట గాంచిన యంతన్
బాపురె యని మది మెచ్చెద
రీపురి పురుడెందు గాన మీతని కనుచున్.

వ. అని యూహించి యాచంచలుండాయూరి పురోహితుం బిలిపించి నిర్బోధించి యొప్పించి తగిన సామగ్రి యిప్పించి వానియింటికి తన మాన్యదారుల నంపుచుండువారును సంస్థవనీయంబుల

యిన పానీయంబులతో దధితైల ఘృత సమన్విత సమస్త పదా
ర్థ సంపన్నంబయిన యన్నంబు భుజియించి కొండన మర్యాదలు
మెండని యతని బలుగతుల నతులొనర్చుచు నతండీవలసిన పం
ట్రద్రవ్యంబు లడుగనేరక నేయుచుండ్రు రామంకుండు కోడె పం
దెంబులపై పందెంబులొడ్డుచు యోగవియోగ సుఖదుఃఖాది స
కల ద్వంద్వంబులం దొక్క చందంబున నుండు మహాజ్ఞానియుం
బోలె నోడుగెల్పుల నొక్కచందంబుననుండు నిట్లుండ నొక్క
నాఁడాపురోహితుని కందువ మందిరంబునుండం.

క. వెసదేశ్రిస్సి యగస్త్యమ్మని
యసహ్య మిస్సబ్బ యనుచు నడుగు లిడుచు బొ
జ్జసమూలము సవరింపుచు
వసుధామరులంత నరుగుపై జేరితగన్.

గీ. కాపువాడన గానే బంగారు కొండ
కాపు సిరి గంప సిరి యంత గావలెనహా
యెంతలో నెంత దిశపట్టె నింతలోన
నింతవాడగుననుచు మున్నెరుగమింత.

క. సుబ్బన్న శాస్త్రి కొండన
బెబ్బులిసే పెత్తనంబు పెద్దరికంబున్
డబ్బున్నవాడెవండో
నిబ్బరమా ధర్మమున్ గణింపందగునే.

గీ. ఆత డెంతటి వాడైన యవును వాని
కేమిగాని బంగారమ్మదే యదృష్ట
మామె వచ్చెను సిరివచ్చె నామెతోడ
నాడవారిదె కాదె భాగ్యము ధరిత్రి.

శా. అయ్యబ్జాజను ఁజెప్పి చెప్పవలెఁ నన్యాబ్జాననా శ్రేణికిన్
మీయాయాపిక యేమి నిమ్మళ్లదవేమీయా యామె విశ్వాసమే.
మీ యా యాదరణంబు నావినయ మేమీ యామె మర్యాద యా
హా యా యిందిర యామె మోహమును నాట్యంబౌదునట్లొప్పెడిన్.

చ. పురుషుడొకింత తైచ్చి పడఁగోయనెఱుంగు నికేమెఱుంగునే
తెరగున దిద్ది యిల్వరున దీరుచుకోవలెనో లతాంగికే
సరిపడుగాక నా తెరగు భామలకెల్లను మేలుబంతియై
దారిమురిసెచ్చు నందరికి నాళికధర్మవిచారణైకయై.

చ. సిరిగలదాన నంచును గుణేశయులోచన విశ్వసీగ దెగ
దరయుక జేయ దెయ్యదియు నాతని కెయ్యదొ లోటు జెప్పమా
పరమపతివ్రతాత్వమున భాసిలుభామిని కన్న యున్న నే
పరువు ప్రతిష్ఠలామె నిలుపన్ నిలుచున్ జనులేక యుండినన్.

వ. సకలసద్గుణ సంపన్నయైన యా యన్నుమిన్న పతి కనుసన్న గృ
హకృత్యములన్నియు దీరవోనీక కాలానుగుణ్యంబుగ బృహస్పతి
గ్రహగ భక్తిశ్రద్ధాది విశేషంబుల జరుపుచుండు నా యిల్లాలిగు
ణంబులు వర్ణనీయంబులు. ఆమె సూర్యగర్భ్రాత్రంబున బవళించి
నిదురించునో యది యెవ్వారలకయిన నగోచరంబనివిందు నట్టి
వంటి కలకంఠకంఠి సోయింటనుండు నాయింట తమ్ముయింటివా
లంటి వెంటనంటి మెలంగుచుంట బాడిప్రంట లతాలంబులగు మ
రియుఁ బతివ్రతల కుత్తమ ప్రవర్తనంబు లాకింటియగాదుం ధర్మ
కర్మంబు మనమెంచరాదుగాని లోనిన్నైదు నాధ్యైదువ రాలిపోలి
క నవతరించెనని చెప్పఁగలనసిన నాసమయంబున నా సావిడియ
రుగుపై బరుండియుండి యాయిరువురి సంభాషణంబులు విని మున్న
తులధర్మకార్యంబుల నాసింగన్న సింగన్నస్మరించి త్రేచికూర్చు
ని నవ్వుచునా విప్రులకిట్లనియె.

ఉ. ఆసిరిజూచిపొంగె దరహాస పతి పెండిలి యాడునంచు సం
తోసమె గాని లోసవతి తోఁచగు పోరని యెంచదన్నయు
ట్టీసరి కెంతసొమ్ము నతడీవలె నేమియు నీయఁడే మొకో
మోసము జేసెనంచు దలఁపోయ రమాయకులు ద్విభూసురుల్.

క. లక్షుల గలవాఁడైనను
లక్షణవంతులను జూచి లాక్షణికుండై
రక్షించు కొనును ద్రవ్యం
బీక్షుద్రుడు లక్ష్యపెట్టఁడే శూద్రుండో.

క. మానాటి నాఁడు నిప్పటి
మానాఁడు నెరుంగమిట్టి మానవు వినిమా
కేనాఁడు చెడెనో పెత్తన
మానాఁడే చెడి యెనూర నగుమర్యాదల్

క. ఆదిని యీయూరనుయా
నాఁడులు కాపురము నుంట నానాటికి మ
ర్యాదలిటులాయె నయ్యా
నాది కతంబున నికేటినాయమె చెపుడా.

గీ. కరము పావనియైన గంగా భవాని
పుట్టె నెచ్చోట నచ్చోట బుట్టినాము
విదురనీతుల కొకవస్సె బెట్టినాము
బలుని పోలిక నాగలి బట్టినాము.

ఆ. మఱియు నాఖలుండు మాయా కళావిశా
రదుఁడు గానఁగఁడు దురాగతమున
గవ్వవేల్చి గెల్చి గడియించె ద్రవ్యంబు
వాని బ్రతుకునొక్క బ్రతుకె చెపుమ.

గీ. శకునికంటె ఘనుండు పుష్కరుని కంటె
మాయకుఁడు లేఁడటందురా మాటకల్ల
అందరినిమించి నాఁడు వీఁడంతవాఁడు
దుండగీఁడు జగంబులం దుండఁబోఁడు.

క. చేరికఁ జేరరు పుండా
కోరుదగా కోరుసాడి కోరుపితూరీ
కోరు లతుకోరు పేచీ
కోరంచు నొగిఁ బడాయ కోరంచు నోరుల్.

గీ. ఇంత కింతయగుచు నింకింత కెంతెను
యంచు నెంచియన్నె యాచరించి
దానబూని చెడెనతం డహా తుండికు
డహివిషంబు చేత నడఁగు భంగి.

క. వింతగ హేమంతముని
శ్చింతి కాంతాకుచోష్ణ సీతభయద్రీ
మంతము వియోగ మనుజని
తాంతభయ స్వాంతమురు దినాంతము వచ్చెన్.

ఆ. ఝాముఝామునకును నేమంబుదప్పక
గాల మెరుకఁ జేయు గతిని గూయు
క్రోళ్ళకాల మృత్యు వెల్ల జీవులడాయు
ననెడి కరణి విడక నడలజొచ్చె.

ఆ. కోడిగూసె ననుచు దోఁడివారల లేపి
యాఁడవారు పనుల నాచరింప
వారికలకలములు మీరె నెంతటికిని
తెల్లవారదందు రెల్లవారు.

మ. ముదుదల్ బోరుల నుగ్గడింపకను గుంపుల్గూడి సంక్రాంతి పం
డగ యేతెంచు నటంచుగోడలకు సున్నంబద్దునన్ జేగురా.

దిగువఁ జుక్కలు చుక్కలట్లొనిడగా దీపించె బారాణియో
వృగధాతాంబరశై రహించులలనా వాగ్రితంబునాభి త్రికల్.

గీ. ఉడువారిపనుల యోరాటములజూడ
జేరవచ్చినవారి బారుజడలు
రాహువనుచునరుచి రవిపారిపోజొచ్చె
ననగబగలు జిలుగు లాయనపుడు.

ఉ. కాంతలలోన రాజగని కాలభుజంగము టంచునెంచి స
క్రాంతేలఁ చెంతనున్న తరి కాలిడనేని మహాబలుండు సం
క్రాంతియడావడిఁబడిన కాంతలబిల్వక నింటిలోన నే
కాంతమునఁ బరుండిన మహాబలుఁ లఁ వడకించునుద్ధతిఁ.

వ. ఇట్లు మహావైభవంబునందె నరాదు సంక్రాంతిపండగ దినంబుల నె
లపట్టినదిమొదలా మునుకి మెకరి కరిణి ముదిరిన మదంబున
నెదిరెరంగక బోంగుచు ..చెంగటి చరణాయుధధరులగు ననే
క సహస్రసంఖ్యల సేనాపతులతో గోరమీసంబులు బెరిగిన గో
రులతో గీర్జుచు పరిచారికల నరించు నైవారంబుల నుపచారంబు
లుగోర వారచూపులం జేరిపారజూచుచుం బచారుజేయు వెలమ
దొరలలో దమతమదొరతనంబు లుగ్గడింపుచుం దమవారిం గా
రవింపుచు వినోదాలాపంబుల నెకసక్కెంబులం బ్రొద్దుబుచ్చుచుం
జెడి రాజలోకంబుతో గలసి రామరావణయుద్ధంబు నందిరువాగు
లవారగు వానరనిశాచర సైన్యంబులచందంబునం గోడిపందెంబు
లకై తేరుస్తాగిన పోరుటంబందెక్కి చనిచని మందబయిళ్ళ ననేక
తెగలం బలు దెరంగుల విడిసిరయ్యెడ.

. గుంపులుగ గాకిమూకలు గూడినట్లు
మందలుగవచ్చి కడు రామ బొందులనలె
వాటము గగూడుకొను నంత కూటమిగతి
కోడిపందెంబు లందందు గూడుకొనియె.

ఉ. పందెముఁ గట్టువారు పఱుపందెములందున బెట్టువారు బల్
సందడి నెట్టువారు తమసందిట కోళ్ళను బట్టువారు నై
యందుల నెందరెందరో తమంతట దామరు దెంచి మించు నీ
కందిలకింపుచుండ నట గ్రక్కున సాగెను కోడిపందెముల్.

గీ. బాంధవులతోడ తమతోడివారితోడ
వివిధపరివారములతోడ వేడ్కతోడ
బళ్ళతోడను వేగు కావిళ్ళతోడ
బట్టి తెప్పింతు రెన్ని రూపాయలైన.

వ. అందుం బడుచుయీనిస వడువున నున్న జనంబుల సమ్మర్దంబు
వారింపుచుం గొందరు పందెగాళ్ళు పుంజులతో చొరబడి ప్రవేశిం
చిన నాచుట్టునుం గుడిగట్టి నట్టుండెనప్పుడు.

గీ. కకిపింగళి కోడిడేగయును నెమలి
యనుచుజాతులు నుపజాతు లొకరపోల్చి
రాజభోజనగమన నిదాఘమరణము
లరసి పై పందెములు సొమ్ములందునుంచి.

ఉ. కాకికి కోడికిన్ గలదు కయ్యము నేడవవంతు నందు నీ
చీకటి శుక్రవారమున జెల్లును కత్తులు వేయుడంచు బల
కేకలతోడ గత్తులనొగిన్ బరుడులతోడ దారముల
వేగ సియమ్ముతోడ దడిపి వేసిరి కాళ్ళకు గాకకోళ్ళకున్.

ఉ. తూచినయట్లు రెంటి నుకతూరి రణోర్వని దించి కత్తులన్
జూచి బిగించి పుచ్ఛముల సొంపుగ నూదుచు దువ్వ చేతులన్
సాచి చటచ్ఛటార్భటుల జప్పుడులొప్పగ జేసి యొంప్పు మున్
లేచి దొలంగియుండిరి ఖళీఫెళి పుంజులు డెన్ని లాడగన్.

వ. ఈవడువున నెడపక నానెలయెల్ల నోడ లెయుంగక నడపరందు.

క. తెచ్చెడిరూపాయిలకును
వచ్చెడికోళ్ళకు దదుగ్రసంగరముగనన్
నచ్చెడివారికి నదిమది
మెచ్చెడివారికి హితంబు మేదినిగలదే.

వ. అయ్యక్కటికంపు టెక్కటంపుకుక్కటపు కయ్యంబున జిక్కిన రొక్కంబగుట నుక్కదక్క యక్కపటి యిదెక్కటిదుష్కాలంబు రామరామ యిట్టిశూన్యహస్తంబులతో నేనేనాడయిన నింటికేగితినేయని వగచుచు మొగంబునిండ ముసుంగిడి తనపాలికాపులతో నిలయంబునఁజేరి.

గీ. కట్టతెగినచెరువు కరణినేనుఁగుదిన్న
వెలగకాయపగిది నిలయమొప్ప
గొంతసేపుచింత గుందిఁదనకుఁదానె
దిగులునడఁగద్రొక్కి ధృతివహించె.

ఆ. నిర్ధనుండునయ్యు వ్యర్థుండుగాకుండి
పాటిమీదవచ్చు పాటిమీద
నోటిమాటమీద నోటుమీదబదుళ్ళు
తెచ్చె కొన్నినాళ్ళు తెంపుజేసి.

గీ. మొన్ననీమధ్యనే యీ ప్రబుద్ధుడొక్క
చిత్రకథ చేసినాడది చెప్పసిగ్గు
కనుపుజించుకొనిన బడుగాళ్ళమీద
వెలమదొరగారి దరిజేరి వెడఁగుదారి.

వ. ఆయన కథావిధానంబున నుపమానంబయిన యితిహాసంబు గలదు. మాబాల్యంబునను బాలక్రీడాసక్తులమగు నస్మదాదులచే నుపచారంబులు జేయించుకొనుటకై యుల్లాసంబుగల్పింప నక్కథ మాతాతయాదేశపూర్వకంబుగ ననుగ్రహించె.

క. అనగననగనొక్కపురం
బునగలడొక వెల్మదొర ప్రభుత్వరీబమరన్
దనకు మొఖాసాగ్రామం
బును స్వగ్రామంబునగుచు భువిన పొరలెన్.

క. అంతటిమానిసినొక్క
వింతగగాలంబుగడుపు వెల్మకులుండా
చెంతనొకయూరనుండు ము
రెంతటిదో నానిగర్వ మీశ్వరుఁడెరుగున్.

వ. మరియు సతండు పుట్టుటకు పామునకును తప్పించుకొనుట కెలు కకుటనుపాయంబుచెప్ప సమర్థుండు కావున నాలోచన కాయన కడ కనేకులు వచ్చుచుండు రాయనయుఁ దన స్వంత వ్యాపారం బులు మఱచి వారల నానందింపఁ జేయుచుండు నిట్లుండ నంద ఱుఁజూచుచుండ భోజనానంతర ముఖప్రక్షాళనంబునకు వచ్చిన పుడు మీసంబులకుంబట్టించుకొను మిసిమి మీగడపెరుగు పిల్లియొక వి చనిన వంటవాఁడే తెంచె.

గీ. ఏలొకో దొరగారు మీసాల పెరుగు
పిల్లిదాగిపోయెసదన వినియుదేమి
పాలుదాగదొయేమి మీసాలపిల్లి
పెరుగుదాగ్రిపుటకని మాటమరుగుసేయు.

వ. వీరిఱువురు నొక్కనాఁడొడపయనంబై చేరియొక గదిలోనంప్ర వేశించి నుండిరంత.

క. చీరగొని బారు నిడుదయొ
య్యారంపు మితారివలె నయూరెయున మహా
దారగలీఁ జీరపఱుగున
హారున నొకచెంపకొరిగి యోడ నడువగన్

సీ. అందు రెండవ వెల్కెయ్యాయున గదిలోనఁ
దనకాళ్ళు దాగుడ్డుకొనుచు సత్త
తాళముల్ మూడు ముక్తాయింపు లిమ్మంచుఁ
జెప్పుచుఁ దానట్లు చేసి కొనుచు
బాపురే హాయి శాబాసు వహ్వ మంద
రము మధ్యమంబు తారకమటంచు
నీకొడుకునకిట్లు నేర్పితివో లేదొ
చెప్పుము కోర్కె-లిచ్చెద నటంచు

గీ. ఘంటఁ మ్రోగిన కరణి నక్కజపు సరణి
బదులు చెప్పిన చోపాసఁ బలుకుచుండ
నవల నా మొఖాసాదారు పద్భుతంబుఁ
జెంది మందుఁ మ్రింగినవాని చందమొంది.

వ. కొంతసేపుండి తనమనంబున.

గీ. అరయఁ గరువునకును చచ్చినంతమంది
ధోసదాసీలు కాసాలు దనకునుండ
నొంటినిట్లురానేల నయ్యో యటంచు
నొకయుపాయ మాలోచించి యొప్పచెడక.

వ. పలుకరించి కుశలంబడిగి పాలకై యొడదిగిపనివాఁడుచేర రానేరకున్నవాఁడుతమనౌకరుఁ విద్య యతులలంబని నియానందంబుననునుభవంబగుచున్నదనిన వీని తనుకట్టుతాళ్ళు తాదెచ్చుకొనె నను నట్లొనరించుకొంటిఁ దగిన వారియుత్పత్తం బయ్యె నెట్లు తప్పించుకొనవచ్చు నిట్టు లేనిపోని చిక్కుల నెక్కొనువా డిక్కరణినగు ననునొచ్చుకొని నౌకరునకుపలె నెలవిచ్చి.

గీ. ఉచిత వేషంబుటాల్చి యనుచితమనకఁ
దెల్లవారు వరకు వాని కాళ్లుగుద్ది

సెలవుగఁ గొని గదిఁజేరి సిగ్గుమాలి
ననుచు నిజవేషము ధరించె ఘనతరిగ.

వ. అటువంటివాఁడు వానిమాటకేమి పగటిమాటలుపనిచెరుపు, రా
పటిమాటలు నిద్రచెరుపు, ననునటుల నూరుమాటలయిన నొక్క
కొరగింజపాటి కావు. కావున నీవివరం బెరింగించితి ననక వానిం
జేరి సొమ్ముగొట్టుకొను సాధనము నాలోచించుకొనుఁడని మరి
యు నిట్లనియె.

క. ఇదిసమయము వ్యవహారము
ముదిరిన నామీఁదనేమి మోసంబగునో
గదకంప మీఁద నేలను
పదిలముగ వదల్చుకొనుఁడు బాహ్మణులారా.

వ. అని సింగన చెప్పినవిని యయ్యవనీసుర లచ్చెరువును భయంబు
ను బెనంగొను మనంబునం గొండన మందిరంబు ప్రవేసించి యం
దు చిత్రసత్కారంబులం బరపంబడిన చిత్రకంబళంబున సుఖాసీ
నులై యుండ నందొక భూసురుండు.

క. కొండనగలుగగ గనకపు
గొండనగా నెంతగనుల కొండనవలెగా
కొండన వలదీతనికి
డుండునె భూమండలమున నుండుసురులలోఁ .

వ. అని యగ్గింపుచు దమధనంబడిగిన.

క. కొందరిని దిరిగి రమ్మనె
గొందరినిఁ గొంతసొమ్ము గొనిపొమ్మనియెఁ
గొందరిని నోట్లగొమ్మనె
నందరినిటు మంచిమాట లాడుచు బనిచెఁ.

వ. మరియు నతండు పాపజాతిపాపంబుచందంబుననప్పుబెరుగుచుండ

క. ఆవంత యెంతపండిన
నావంతయు మిగలదంచు నతడెదగొనినా
డావంత యింత యనరా
దావింతయె నేదలంతు నందరిలోనన్.

వ. తదనంతరంబ కాలదోషంబు పట్టనున్న నోట్లు మరల దిరగవ్రాయుచు మొండివాఁడు రాజుకంటె బలవంతుఁడందు రాచందంబున గొండనగండుకొని యప్పాడియుం దప్పి యొక్కపారుని నోటు కాలదోషంబునకు సిద్ధంబయ్యె దానిం దప్పించుక నెక్కరింప వలెనని దలంచుచున్న సమయంబున.

శా. ఆవిప్రోత్తము డిష్టబంధువులతో నాస్త్రాళితో హాళితో
శ్రీవిద్యాఖనులైన భూసురులతో శృంగార వేషంబుతో
బ్రావీణ్యంబున మించుభాషణలతో పైవల్వ జీరాడగా
ఠీవిన్ వచ్చె పురంబుచేర హరిమాడ్కిన్ బెండ్లివారుంబలెన్.

వ. ఇట్లు వచ్చి బంధుమందిరంబున బ్రవేసించి కొండనకు వర్తమానంబు బంపిననతండు.



క. గుండియలు ఝల్లుమనగా
గొండనదిగ్గునను లేచి కొనసాగదెనే
నుండ్డిన యత్నంబనుచును
రండనితన తోడివారి రయమున గొనుచున్.

గీ. వంటయింటిమూల వసియించివారితో
నిట్లులనియెనింక నేటిమాట
నీటిమూటలయ్యె నేటిమాటలునాటి
నోటుమాటకేమి సూటుచెపుడ.

గీ. పిడుగువలెవచ్చినాడింత విడవడింక
నేమిసేయుదమనఁ గొక్క డిట్లులనియె
జాలుజాలింపు మేల విచారమింత
మాత్రమునకొక్క సూత్రంబు మనకు లేదె.

క. పేచిలకు పెదబాబన్న
నీచంద మెరింగెయుంద్రు నిఖిలజనంబుల్
జూచెద వేమందురోయని
నీచేగాకుండుపనులు నే నేరుతునే.

గీ. ఎన్నికంతుత్తైన నేనుగోసితినినా
కంటియంతనొప్పి గానసంచు
వైద్యుడై నవెడినై ఖరినాడెద
విప్పుడనిన నాతడిట్లులనియె.

గీ. పనిగలుగు నెప్పుడప్పుడు మనమునెంత
వానికైననుచెడునప్పు పరులవలయు
నవనిగొండంత మంగలియైన నేర్పు
దనరతనతలదాఁగొర్గఁ గొనగలాడె.

క. నాతరమెరుగక వ్రాసితి
నాతరివ్రాయుమననూటు నదెవానియయోగ
వ్రాత బలిగోరునని యెదె
రాతెర గెరిగియు దలంపనైతినసంగా.

శా. నాకుందోఁచినభంగిఁజెప్పెద నదే నాడెంబుగా నెంచి నీ
లోకఖ్యాతమునొందు మెట్టులన నీవా బ్రహ్మవంశాగ్రణీ
గాకఁ జల్లగ జేరి నీగొడవయుంతఁ కల్పనాశక్తిమా
యాకౌశల్యమెలర్ప జెప్పకొను మాద్యంతంబు లేకుండఁగన్

క. మాటలనేటికి బాకీ
మాటకు నేమందువంచు మరిమరి యడుగన్
నోటు తిరిగివ్రాసెదనను
మాటలతోఁ ప్రొద్దుబుచ్చె మధ్యాహ్నమగున్.

వ. పిమ్మట నెంత మొత్తమ్ము తగ్గింతురను మంత సనంతమణిగ్రుంకు
నావలనావలసంగతి నావలన నయిన సహాయంబు జేసెద నన న
తండట్లు కావించెనంత.

క. అప్పాలుగొని చిక్కులుపడు
నప్పాపి యవస్థజూచి యర్కుఁడు దనకున్
దప్పదని సిగ్గుతోఁ జనె
నప్పుడునా పశ్చిమాచలాంబుధి గ్రుంకెన్.

వ. తదనంతరంబయ్యవనీసురుండు

సీ. ఇష్టమృష్టాన్నంబు లింపుతోఁ భుజియించి
వారలిష్టాగోష్ఠి వలనుదగిలి
కాలంబు జరుపంగ నాలోఁగుభాలున
నావిప్రవుంగవు డరిగిమంద
సముదెచ్చి పట్టెమంచముక్రింద బెట్టియా
పై తాటికమ్మలు పగలగొట్టి
కట్టినకట్టలు పెట్టెగుంచముపైనఁ
బవళించె విప్రపుంగవుడు వేడ్క

గీ. బంధుజనులతోడ బాలికాపులతోడ
హితులతోడ చతురమతులతోడ
మంతనంబుతోడ మందువాలోపల
నిండువేడ్కతోడ నిద్రనొందె.

గీ. అంతనక్కడ గోపుబారంత మాటు
మణిగెనని లేచి జనియుక్క మరుగుజూచి
తొంగితొంగిజూచుచు పోరిడ దొంగజాడ
బారిహర్మ్యమునిగోడప్రక్క నిర్భయముతోడ.

గీ. నిల్చియాలకించి నిశ్శబ్దమైయుండె
నిదురనుండిరంచు నిశ్చయించి
సమయమయ్యెనంచు జప్పుడుగాకుండ
రండురండటంచు రయము మెరయ.


క. ముందర సింహద్వారము
నందగు తల్పునకు దక్షిణ ద్వారమునన్
బొందించిన తల్పునకున్
ముందర వెలుపలను గొళ్ళెములు బెట్టుటన్.

గీ. గారిమ కైవాడచరుడు దొంగలకుపరుడు
దాలిగుంటలలోని ప్రధానవరుడు
మదురుసింహాసనాసీను డదియురింగె
భైరవుడు చోరజనకాల భైరవుండు.

ఉ. ముందరికాళ్ళు రెండు నిలమోపక ధుమ్మ్రస ధూళిరేగగా
సందడిజేసి దువ్వుచు వెసన్ దలక్రిందుగ మ్రోరయెత్తియా
సందదరన్ దొరన్ మొరగసాగును నాగునెదుళ్లులార నా
ముందర మీదురాగతము పొందని చెప్పిన చొప్పుచొప్పడన్

క. ఆభవనమునకు దీర్వరి
యై భాసిలు భాగ్యశాలి యమలావతియుఁ
శోభావతి మేల్కనియె మ
హాభీకరరవళి భైరవాశ్వము మొరుగన్.

ఉ. ఆమెయు నిద్రలేచి సలయంబున దీపముఁబట్టిచూచి యి
ట్లేమొకో కుంటికుక్క యెలుగెత్తెనటంచును సంశయాత్తయై
యామెయు తల్పుఁదీయఁజని యావల గొళ్ళెము పెట్టిపోయినా
రేమొవ రేగినారవలి కీయెడ నంచును బల్కరించినన్.



వ. అందఱు మేల్కొనిరంత నామెయు తల్పు సందున నంగుళింబు
లంజొన్పి కదల్చి గొళ్ళెంబులందీసి యుం దేమియుంగానకుంట నం

దరు నిస్సందేహంబున యథాప్రకారంబునం బవళించి శ్వపాల
నాలో నాచోరులు సారమేయారావంబున నయ్యాగారంబునంబ
డిన సందడి నెరుంగక మూర్ఖత్వంబున.

క. అడ్డమువచ్చెడి కుక్కకు
నడ్డముగానింతబెల్ల మట్టువైచిన యా
గడ్డయది నోటఁగరుచుక
బిడ్డవలెన్ దిరుగఁజొచ్చె విశ్వాసమునన్.



క. వంచకులగూర్చి రకర్ముల
బంచమ్మహాపాతకులను బరమాప్తులుగా
నెంచెదరు మురికిపొట్టకు
లంచముదినువారలిట్టులన్ ధరలోనన్.

ఉ. గుమ్మము ప్రక్క నొక్కడును గోడసమీపమునందు నొక్కడుం
గమ్మరి యింటిపంచ పయిగాపుగ నొక్కరుడుండ రాళ్ళు వ
స్త్రమ్మున మూటగట్టి సుకరమ్ముగ జప్పుడు గాకయుండగా
నెమ్మని గోడదాటి యొక నేర్పున గొందన మొండిగండనన్.

సీ. ధనము పెట్టిన పెట్టె కనిపెట్టినట్టి యా
గడిగోడ దరిజేరి కదలకుండి
మోకాళ్ళు నేలపై మోపి మూరెడుపైన
సూటిగా గోడకు నాటవెట్టి
పిడికిటబట్టిన పిడిరొమ్మునను దాపి
పట్టియామొనవాడి వంకకత్తి
చప్పుడుగాకుండ చప్పుచప్పున ద్రిప్పి
పడెడి బెల్లులు చేత బట్టి ద్రింపి

గీ. సంబరంబున గొప్ప కన్నంబు వెట్టి
ధ్యానుగోనికిజని వెలుంగైన దివ్వె
యార్పి మందస మందంద సరయుచుండె
నాతిదేరిన గడిదొంగ దారిమీరి.

క. దైవవశంబుననాలో
నావిప్రుడు మేలుకాంచి యటుగన తడుకన్
బోవ సమకట్టె నదిభూ
దేవుడుకని పెట్టె విధిని దెలియగవశమె.

వ. అతండు కన్నంబునవచ్చి గుమ్మంబునం బోవనున్న వాడగుటం జేసి మందువాలో నిద్రించువారి మధ్యమార్గమ్మునం బోవుచుండె నంత నభ్యామీసురుండు పెద్దమూత వెట్టిన నొక్క పెట్టున నందరు మేల్కొని చూచి లేచి యాచెనటింబట్టుకొని రప్పుడు గుప్పగుప్పున గొప్పచప్పుడుప్పతిల్లం బరువిడుచుండ నందుగొందరు వెంబడించి.

క. పైకావు కాయుచుండెడి
యాకావుల బలిమిబట్టి యదలించివడిఁ
జీకాకుబరచి తెచ్చిరి
మోకాళ్ళఁ బొడిచిగుద్ది మొత్తిరయమునన్.

ఆ. అంతనాకలకల మాకసంబుననిండ
మీరనిరుగుపొరుగు వారలెల్ల
లేచివచ్చిచూచి యాచెనటునిబట్టి
తిట్టసాగిరొక్క పెట్టుగాగ.

క. చిక్కనిక నోటువారియు
నెక్కుడికేగంగజాలు నితఁడను కరణిన్
రెక్కలలరించి యొ...టు
గొక్కరకోయంచు గొంతు గూయదొడంగెన్.

సీ. ఎంతమిత్రద్రోహ మిప్పుడొనరింపగా
బూనెనంచునుదిట్టి బోవువారు
నీనయు నదృష్టవంతుని జెర్ప నెవ్వాని
కైనతరంబానె యనెడివారు
నెంతయదృష్టమో యెంతలో మెలకువ
వచ్చెనాయనకంచు బలుకువారు
నీదుష్టుడెప్పుడు నిట్టిదురాగతం
బులెజేసినాడంచు బలుకువారు

గీ. నెంతకష్టపడెనో యేమి ప్రయోజన
మిచటబట్టుపడియె నీతడంచు
బరిహసించువారు బట్టుతిట్టెడివారు
నగుచునగుచుజనిరి యచటివారు

వ. మరియు నింకవీని మొగంబునకు జిట్టెడుప్పుప్పుబట్టునే యనువా

రును పలిచచ్చిన బ్రతుకవచ్చునుగాని పరపతి చచ్చిన బ్రతుకవచ్చునేయనువారును మేదినీమొగంబున మొదులుదాప నెంతజక్కగ గూర్చుంటివిరా నీముసుగుముక్కలుగానని నెటికెలవిరచుచు బోవువారును వీనిరూపు తెల్లవార నెల్లవారికి మారుపు తెల్లవారె పోదమురండని పోవువారును నైయనేక ప్రకారంబుల నాహాకారారావంబు భూనభోంతరాళంబు నిండించిరా సమయంబున.

క. వెలవెలబారెడి మోములు
తలవంచుకయున్న యాకృతఘ్నుల పొలుపుల్
దెలుపగ వెలసెనో యనగా
నలుదిక్కులు తెల్లవారె నంబికులేశ.

క. పట్టుబడిన దొంగలబడ
గొట్టినకన్నంబుజాడ గోరంబడిచూ
పట్టినగారిమణియనఁదొలి
గట్టున గనుపట్టె ద్యుమణి గనమిత్రమణీ.

వ. తదనంతరంబు బథమాహ్నంబుగావున నావినోదంబు నేత్రోత్సవంబుగావించి వారివారిపనుల కెడసేయక నిజనివాసంబుల కతిగిరంత నొకవయోవృద్ధుండు ముసుగిడికూర్చుండిన కొండనంగని.

క. నీసిగ్గుచిమడ నెంతలు
జేసితివి కులంబువారి సీయున నవ్వుల్
జేసినవారలు లేరో
యీసరణిఁ జేసి నారో యితరులు మనలోఁ.

క. ఋణశేషము రణశేషము
వ్రణశేషము నెందునుంచ వలదని పెద్దల్
వినుపింపగ వినియుందువ
ఋణమెట్టులదీరునో యెరుంగవెవతా.

వ. ఇందుల కొక్క యితిహాసంబుఁ జెప్పెద నాకర్ణింపుము.

ఋణవిమోచనోపాఖ్యానము.

క. నింబాశ్వత్థరసాలక
దంబప్లక్షాదివృక్ష తతినతిలావ
ణ్యంబైన యేలాపురనా
మంబున నొకపల్లె టూరు మహి నొప్పారున్.

క. ఆపల్లెను గాపురమగు
కాపులు వ్యవసాయమందు గష్టపడుటనే
లోపంబు లేదు వారికి
నేపాటిదొ వారి భాగ్య మీశ్వరు డెరుగున్.

గీ. పాడిపంటలనిన వారిదే సామ్రగు
గాక నోరుల జెప్ప గాదు వెదకి
జూతుమనిన లేరు సోమరులాయూర
బాధపడరెంత వారలైన.

గీ. నాల్గుపొలిమేర్ల లోపల నాటుకొన్న
భూము లెప్పుడు పదివేలు పుట్లు పండు
బీదసాలను నాయూర లేదొకప్పు
చేలు పండి యొరఁగి యుండు కాలమందు.

వ. ఒక్కమాసపుండా చేలమధ్యనుండు మార్గంబున నేగుచు

సీ. పాంథజనాళిపై పంచబాణుండేయు
నైదు బాణములో నాగ నాకులమర
విరహిణీజనముల వేటాడి మరుఁ డెత్తు
నొప్పు ధ్వజములో నా నూచలమర
స్మరుడు మోహింపించిన జయఘంటరవమనా
మురువైన సగలగల మ్రోతలమర

పాతాళమును జయింపగ నోపు మారుడంచు
జూపునా వెన్నులసొంపులమర

గీ. నెందుబామునుట్టిడు నంత యెడము లేక
నెదురుపిడెము తెరంగున నెదురు లేక
జేయియెత్తున బెదిగిన చేను చెంత
గోవ బకపక నవ్విన పోల్కి దోచె.

క. అడవిని హృదయము ఝల్లన
బెదరి బెదరి తిరిగిచూచి వెరపుగ దురన
వ్వెద రెవ్వారును గనరా
రెదురై యీభూతమున నేతెంచినదో.


క. అనిసంశయించి యొడలె
ల్లనుగడగడ వడకనొక్క లాగున ధైర్యం
బును దెచ్చుకొని రయంబున
పనిగొన సనుగిడ గమగల బకపక నగియెన్.

గీ. వెనుక తిరిగిజూచి వెరగంది యెవ్వగు
లేర హాబుణంబు దీరునేమొ
పండి యుండు చేను బలిగోరునందుగీ
మార్గమధ్యనిట్లు మసలజనునె.

చ. అనితలపోసి యాంతడడు గామడదూరము నైననేగగా
వెనుకొనిగ్రమ్మరన్ నగుచు వేదురునై దొరనై ఖరిన్ దొరన్
జనగను సాహసించితివి చాలునటన్నిలు మన్న భీతితో
గనెదన వెన్క నాపాలదుు గాసరినెద్దపురిన్ దయాపరిన్.

వ. కని మనంబున నెక్కొను భయంబొక్క ఫక్కినడంగద్రొక్కి
పెల్లుకున్న ధైర్యంబు నెక్కించుకొని.

గీ. నిలచియుట్టులనియె నిర్జీవియైయుండి
నన్నుజూచియేల నవ్వినావొ
కారణంబువినగ గౌతూహలంబయ్యె
ననగనెద్దుపుత్రి యతనికనియె.



క. తెరువరి ముందరినీదగు
తెరగెఱిగించెదవొనాడు తెరగువినెదవో
యెఱిగింపు మేనునవ్విన
తెరగవ్వల వినవలసిన దెలిపెదననినన్.

క. ఇదిగొప్ప గడుసుపిండము
గదరప్పాయనుచువెరగు గదురగవినునా

కథఁజెప్పెద నాపాలిటి
యుధిదేవతవీవు భాగ్య మబ్బెనినుగనఁగ.

వ. అనిననదివత్సా! నీవుమిక్కిలిబుద్ధిమంతుఁడవువలెదోఁచుచుంటివి నిది బాగుపడువానికగు లక్షణంబట్టు దెల్పుమనిన నతండో భాగాదేయమ్మా మున్నాటికులంబున నెన్నిగన్న యుక్షిభవ వంశంబున జన్మించి తజ్జాతివారికిం బరమధర్మంబైన బ్రాహ్మణ పాదసేవయందాసక్తుండనై యొసఁగ్చుచు బాపనంబైన కృషిజీవనంబునం గుటుంబభరంబు వహించి దంతువర్గంబునం దగులుకొనిన కీట కంబు డంబున సంసార చక్రంబునం దగులుకొని.

గీ. చేసినాఁడ బెక్కు చిల్లరరుణములు
కడిదికష్టములను బడితినెట్టు
నిల్లుని టినిండ నిటారిళ్ళుతలయుఁ
బొప్పిగట్టనెడి పోల్కియయ్యె.

క. కళపెళ నుడుకుచు నెప్పుడు
నులుకొందవ మదీయహృదయ మొద్దును బెరుఁగన్
గలఁజోసినట్టులుండును
దెలివిసనేఁ దిటముసడలె దిగులునువ్రడమెన్.

వ. కావున నెక్కడనైన నొక్కచో నొక్క మొత్తంబుగ నప్పుదెచ్చి యాయులజడి బాపుకొందునను నిశ్చయంబునం బోవుచుంటినిది నా తెరంగనిన.

గీ. ఎంతబుద్ధిహీన మింతెకంటెనువేరె
చిచ్చుగలదె కాల్ప పిచ్చివాఁడ
యప్పుజేతుననుట తప్పుజేతుననుట
తప్పుకొనుట కేది దారి చెపుమ.

క. చిల్లరి ఋణముల చేతనె
యుల్లరి పాలై తినంచు నంటివి గద నీ
కెల్ల ఋణంబును దీరమి
నిల్లుంబో నమ్ముకొనుచు నేమారుదువటన్.

వ. అప్పుడె సంతాపయుకష్టంబు బడవలయ్యెనుగదా యుండ నిల్లును బంధమంచంబును లేకుండునప్పు డెవరి పంచ జేరెద వెద్దిసుఖంబు నీబుద్ధిని నీవే యాలోచించుకొను మింక నా తెరంగు వినుము.

మ. తొలిజన్మంబున నుత్తమాన్వయమునందున్ బుట్టి నాతోడి వా
రలు మద్వంశజులైన క్షత్రియులు ఘోరక్రూర దుశ్చారులై
చెలువం బెంచన దుర్మదాత్ములై ధనమార్గింపన్ మదిన్ జేసి పె
ద్దల శుశ్రూషలదన్ని వారికడ విద్యాభ్యాసమున్ జేసితిన్.

గీ. మరియు నేనరుణోదయాత్పూర్వమునందె
స్నాన సంధ్యాజపాధ్యయనాదులను
దీర్చి గీతనామంబును దిద్దినీకు
కావి ధోవతుల్ ధరియించి కేవమీర.

గీ. చిత్రకంబళమందు వసింప బంధు
రాజినను గాంచి శ్రీరామ రాజువలెనె
కూరుచుంటివి సౌఖ్యముల్ గూడననుచు.
రమణ మెచ్చుచు నుందురా రాజసంబు.

ఉ. ఏమికొరంత లేదు పరమేశ్వరు సత్కరుణారసంబునన్
భూములు పండుచుండు జిరపుణ్యులు బంధులు నెల్లవారు నా
సేమమె గోరుచుందురు విశేషముగా నితిహాసకావ్యముల్
వేమరు నే బఠింపుచును వీలుగ గాలము గ్రమ్మరించితిన్.

వ. అందు

సీ. సమతతోడుత సహింసాపరమోధర్మ
యంచు మాంసము నిషేధించినాడ
నేమంబుతో బ్రాహ్మణోమమదేవతా
యంచు బ్రాహ్మణుల బూజించినాడ
నతినిష్ఠతో సగాయత్ర్యాఃపరంమంత్ర
మంచు గాయత్రి జపించినాడ
ఘనతతో నాన్నోదకంసమందాన
మటంచన్నసత్రంబు లుంచినాడ

గీ. నెన్ని పుణ్యంబులనుజేసి యున్ననేమి
నెంతవాడనై యుండిన నేమి తుదకు
గాలవశమున బుద్ధి సంకటముజేసి
యెండవానల వలయుచు నిట్టులుంటి.

క. అనవిని నంబిశివబ్రా
హ్మణుగనియో వీరభద్ర యద్భుతమెవరీ
యనువున జెప్పరు వానికి
నెనసిన యాబుద్ధిజాడ్యమెయ్యది యనినన్.

క. వినుమాపునుకను నీయ
ట్లనె యాతండడుగ జెప్పె నది యాతనికం
చును సింగన యిట్లనెకొం
డన తప్పడిగిన ఘనోఘనధ్యానమునన్.

వ. వత్సా మాస్వగ్రామ సమీపగ్రామంబున నొక్కధనికుండు బు
ణదాతకలం డతండమితార్థంబులర్థింప నిచ్చునినివిని విధివశంబు
న నతనింజేరి మదాగమనవృత్తాంతంబెరింగించిన.

ఉ. ఇచ్చెదనర్థమెంతయిన నీభవమందున నెంతతీర్చెదో
బచ్చదలిర్ప ముందరిభవంబున నెంతఋణంబుదీర్చెదో

యుచ్చ్యగ దెల్పి గైకొను మటంచు నతండు వచింపబుద్ధికిన్
వచ్చెనుజాడ్య మేమనగ వచ్చును కన్నులుగాన నిచ్చెనే.

మాలిని. ఏవిధినైననుదీర్చెద నీఋణమెంత యొకింత గొరంతయునన్
భావిభవంబున నైననుదీర్చెద భావభవారిని భావిభవ
శ్రీవెలయించు గృషి ప్రజకంచు విశేషముగాంచు మనంబగుటన్
ధీవర కావర మీవరకున్ గన దేవరపాదములానయునన్.

వ. వల్లెయని యాయాయలఘువ్రతుండడిగిన యర్థంబొసంగినం గైకొని పురంబుజేరి మహావిభవంబున.

సీ. ప్రతివత్సరంబును పండుమాన్యక్షేత్ర
 ములు పాడిపంటలెప్పుడును ననేక
విధములదరుగక వెలయుచునుండును
 కొడుకులు కోడండ్రు కొమరితెలును
వచ్చిపోయెడిబాంధవవ్రాతముపురుళ్ళు
 వడుగులు పెండ్లిండ్లు వరుసతోడ
నెడపకయాయింట నేప్రొద్దుజరుగుట
 నతిశయించెనువ్యయ మపుడుఋణము

గీ. దీరుచుండునుగాని వాదించినట్లు
అంతయునుదీరదెంత ప్రయాసపడిన
మరియుశుక్లపక్ష ద్వితీయాబ్జు కరణిదినది
న ప్రవర్ధమానంబై ఋణంబు బెరుగు.

క. పాపంబు బెరిగినట్లుల
నేపారగబెరుగుచుండు నీఋణమికనే
నేపగిది దీర్తునను సం
తాపంబున గుందుచుండు దహాతహపడుచున్.

వ. ఇట్లుండి కొంత కాలంబునకు గాలవశంబునం గాలధర్మంబునొం
ది. తదనంతరంబ రెండవభవంబున నమ్మహానుభావునింట బెరు
గుచున్న గోవు గర్భంబున మహోక్షంబనై పదకారులుదున్ని మృ
తినొంది తద్వృషంబునకే యీ తెరంగున.

క. ఎండలవానలనలయుచు
నుండితినింకెన్ని నాళ్లిటుండగవలెనో
మండలపతికై నను భూ
మండలమునదప్పు రిత్తమానునె చెపుమా.

వ. మరియు నిట్లొక్కసందంబున రాదనేకరూపంబులగు నింకొక్కప
క్క నొక్క చక్కని చిన్నికథచెప్పెద సావధానంబుగా వినుము.

మ. ఒకప్రోలొప్పవిరించి సృష్టి ననమానోత్కృష్ట విస్పష్టభ
ద్రకరప్రస్ఫుటనూత్న సౌష్ఠవముచేతన్ గాంచనాప్తి శు
భశ్రీకరాశ్వప్రకరోత్కర ప్రకటశుంభద్ఘట్టితోత్తుంగసౌ
ధ కనత్కాంచనధూళి నభ్రితటికిన్ తథ్యంబుగా జేయుచున్.

క. ఆవీటనుండు నొక భూ
దేవుడు దమనుడన ప్రతిదవ్వందుండై
దేవజ్ఞులాహితాగ్నులు
భావింపగదగుమతిన్ సభాపతి యగుచున్.

గీ. తన వినిర్మలమైన చిత్తంబులోన
నిండి వెలిబర్వెనన నింద్ర నీలరుచుల
దెగడు వెండ్రుకలన్నియు దెల్లనయ్యె
గడిదివార్ధక్య మేతెంచు కాలమునను.

వ. ఆసమయంబున నొక్క గొల్లపల్లవాధర చల్లమ్మబోవుచు మార్గ
మ్మున నమ్ముసలివానింగని తనయావన గర్వాతిరేకంబున.

గీ. ఆధరామరునెత్తిపై నన్ని పెంకు
లెత్తిపోసినవ్వుచు దనయింటికరిగె

దురోదరోపాఖ్యానము.

నంతనమ్మహాత్ముఁడు పింగళాఖ్యునాత్మ
శిష్యునొక్కని చెంతకు జేరబిలచి.



ఉ. పిన్నటనాటనుండియును పింగళినాకడ నుండి వేదముల్
మున్నుగ సర్వశాస్త్రములు మోదముతోడుత నభ్యసించినా
వెన్నివిధంబులంగననహీనబలుండ నినువంటిబుద్ధిసం
పన్నునిగాననెందునొక వాంఛితముం జనియించె నామదిన్.

మ. అమరన్ మత్పితురార్జితంబులగు మాన్యక్షేత్రముల్ స్వార్జితా
ర్థములన్ జేసితినీయధీనముగ ధర్మప్రీతినాగన్ దద
ర్థములన్ బాలనసేయుమన్ స్వజనదారాపుత్రమిత్రాళిక
ర్హామునీకిందలియర్థభాగము యథార్థంబింతయుం బుత్రకా.

క. విప్రప్రేరితధర్మము
లప్రతిహతగతినొనర్చు టర్హమగుట బ్ర
హ్మప్రీత్యర్థంబనుచుమ
హాప్రీతినిడుము తదర్థమర్థార్థులకున్.

వ. తక్కిన నగబాలు ధననిక్షేపంబుగావింపుచుండు మఱియుత్తమ ధర్మంబనిచెప్పి యొప్పగించిన మంచిదని యట్లొనరించుచుం గ్రమక్రమంబున సక్రమప్రవర్తనుండయ్యె నయ్యనఘుండడిగాంచి విచారించి పంచప్రాణంబు లక్కాంచనంబుపైనుంచి పంచత్వం బునొందె పింగళుని భార్యాగర్భంబునంబడియె తదనంతరంబ పింగళుండు తండ్రికిం బోలె దహనతిలోదకాది కృత్యంబులు విధ్యుక్తంబుగా నిర్వర్తించి యథాప్రకారంబునం బ్రవర్తింపుచుం డెనంత.

క. పింగళునంగనయగుకన
కాంగియుబంచాంగశుద్ధి యగువేళగమా
రుంగనియెం బురుడుదీరగ
నంగనతో గోడుకుతోమహావేడుకతోన్.

క. దహనుడను నామమిడిధ
ర్మముఖరశాస్త్రములనెల్ల రహినేరిపిమో
దమునధనతనికినుపనయ
నముజేసియనంతరంబున విభవమునన్.

గీ. జుట్టుకొలపెట్టినట్టుచూపట్టునట్టి
చానను ద్వాహమొనరింప శైశవాబ్ధి
లింకజూపట్టుగిరులన నింతికిజను
బంతులొప్పెనుయౌవన ప్రాయమునను.

వ. అంతనాదంపతుల నేకంబుజేసి రామరునాడు.

క. తలనొప్పియుదాపజ్వర
మలసటయును వడకునొదవెనాయుభాగ్యం
బిల లేనివానికెన్నియు
గలిగిననవియెల్లనేమి కార్యముచెపుమా.

వ. పింగళుండును ధనవ్యయంబెగాని యౌషధ ప్రయోగంబులవలని ప్రయోజనంబు గననేరక వగచి తన యంగనంబిలచి వగచుచు తనతలం పెరింగించిన.

ఆ. వెడఁదగన్నుదోయి వెడలుజలరేఖలు
పైటచెఱఁగుతోడ బాయఁదుడిచి
మాటజెప్పలేక మగువకంఠాభర
ణంబుదీసియిచ్చె నాథునకును.

క. ఇదికుదవబెట్టి దెచ్చెద
నిదె ద్రవ్యంబనుచునాతఁడేగిన పిదపన్
బెదవులుదడపుచుదనక
ట్టెదుటన్ జింతించుతల్లి నీక్షించియనెన్.





ఉ. మందునుదోఁగుతమ్మి విరిమాడ్కిని గాటుక కంటినీరు చే
మించినమోముదమ్మి నెలమిన్ ధళుకొత్తగనీక వీకనీ

నంచునవంచి యెత్తికవెసఁ బగజెందగ నేలనమ్మ నన్
న్నెంచకుమమ్మ పుత్రునిగ నేనుఋణస్థుడనమ్మ యమ్మరో.

చ. కొడుకులకోటియీ మయిని కూరిమినందరు సమ్మతింపగా
బడసితివార్థగస్ మము శుభంబుగనుంటివి యింతదన్క నే
యెడ వగయెట్టిదో యెఱుగవిప్పుడు నట్టులనుండవమ్మ నీ
కొడుకులజూచుకొమ్మ మది కూరిమినుంచకుమమ్మ నా పయిన్.

చ. జననుననేనుదొల్లి పురుషార్థచతుష్టయ వర్గసిద్ధికిన్
ధనమునొసంగి తద్వ్యయవిధానము జెప్పితి నట్లొనర్పడీ
ధనమపుడిచ్చినాడను యథాస్థితికిప్పుడు దెచ్చినాడ నా
యనకును నీకునాకు ప్రియురాలికి దీరెఋణానుబంధమున్.

క. సోదరులై దుగుచనుశా
తోదరి ఋణమున్నవార లొప్పగ మీరా
యొనుగురజూచుకొనుడు ద
య్యాదృష్టముప్పుగడచు నందరిచేతన్.

చ. కడుపుఫలించెనమ్మ నినుగాదనువారెటనుండరమ్మ నీ
కొడుకులు నీకు సేమములు కూర్చెదరమ్మ సుఖించవమ్మ నా
కడుపున నీఋణానలుని గాంచనెలేదనుకొనగదమ్మ నీ
కొడుకునుగాను నాయెడల కూరిమినుంచకుమమ్మనావుడున్.

1. నీవులేనినాడు నేనీడ నీమోడు
నకటముక్కువచ్చలారనట్టి
పడుచుపాపయింక పామునకున్నన్ని
యేండ్లుగలవు నేభరించుటెట్లు.

తల్లికిఁ గుమారుండిట్లనియె.

చ. అదియునుగోపకామిని ధనాశను తన్నువరింపుమంచు స
మ్మతమున నెన్ని మాయలను పన్నిన నేనటుజూడకున్న ప్ర
ల్లదమున జిల్లపెంకులు తలందిగబోసి నిరాశనేగె న
య్యాదియు ఋణానుబంధమున కమ్మరొ కారణమేలచింతిలన్.

చ. అనవుడుతల్లి మన్నగవ నశ్రుకణంబులు జిమ్మచెమ్మటల్
దనరిన చెక్కుటద్దములఁ దద్దయుబార నెలుంగుజేసి హా
తనయుడ తొల్లినెత్తిని మదంబున పెంకులుబోసెనంచునీ
వెనయగ దానినెత్తిపయి నిప్పుడునిప్పులు బోయజెల్లునే.

క. నీవింత యెరిగియేటికి
వైవాహికమైతివయ్య వలదనవైతే
నావుడిదికర్మబద్ధము
గావున వగపేలననుచు గన్నులుమూయన్.

వ. కట్టా యిట్టిశోకంబెట్టు భరింతుమని కన్నీరుమున్నీరై బార మో
ములమోదికొనుచు వానిపైబడి వగచుచుండిన యాలునుం గోడ
లిం బడియున్న కుమారుంగని ముల్లోకంబులు నిర్మూలనమ్మబయి
ననాడువలె బెద్దయెలుంగునందుఃఖించు పింగళి జుట్టిముట్టి చుట్టం
బు లెట్టకేలకు నూరార్చిన నతండును దనమామ గుమారుడున కు
